వధూవరులకు ప్రజాప్రతినిధుల ఆశీర్వాదం..



హవేళీఘనపూర్ మండలం తొగిట గ్రామ మాజీ సర్పంచ్ శ్రీహరి కుమార్తె రవళి వివాహం విజయ్‌సూర్యతో ఆదివారం జిల్లా కేంద్రంలోని హెచ్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహానికి ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, హవేళీఘనపూర్ ఎంపీపీ నారాయణరెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు.

- మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 18

చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్ గ్రామానికి చెందిన తూపాకి వీరేశం కూతు రు రజిత వివాహం రాజుతో ఆదివారం జరిగింది. ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సోమక్కపేట సొసైటీ డైరెక్టర్ కవితాశ్రీశైలం హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

- చిలిపిచెడ్, ఫిబ్రవరి 18

అయ్యప్ప ఆలయంలో అభిషేకాలు

రామాయంపేట, ఫిబ్రవరి 18 : రామాయంపేట అయ్యప్ప ఆలయంలో 18వ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం మణికంఠ స్వామికి అభిషేకాలు చేశారు. ఆలయంలో కొలువైన చిదానంద స్వామికి అభిషేకాలు, మంగళహారతులు, నైవేద్యాలు సమర్పించి, యజ్ఞాలు చేశారు. అనంతరం గురుస్వామి, పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

అయ్యప్ప స్వామి ఆలయ అభిషేకంలో పాల్గొన్న గురుస్వామి జితేందర్‌గౌడ్, స్వాములు

మల్లికార్జున స్వామి జాతర

రామాయంపేటలోని మల్లికార్జున స్వా మి జాతరలో యాదవ కుల సంఘం ఆధ్వర్యం లో మంద గంపలను ఆదివారం ఊరేగింపుగా మల్లన్న ఆలయానికి తీసుకెళ్లి సమర్పించారు. ఆలయంలో కొలువైన రేణుకా ఎల్లమ్మ తల్లి అమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు.

- రామాయంపేట, ఫిబ్రవరి 18

ఆరో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా..



కౌన్సిలర్ దేమె యాదగిరిని సన్మానిస్తున్న వార్డు ప్రజలు

రామాయంపేట, ఫిబ్రవరి 18: ఆరో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కౌన్సిలర్ దేమె యాదగిరి తెలిపారు. ఆదివారం వార్డు ప్రజ లు కౌన్సిలర్ యాదగిరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేటలో ఆరో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. నాలుగేండ్లలో రూ.30 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించానన్నారు. కార్యక్రమంలో ఎండీ ఇమ్రాన్, రవి, బీర రమేశ్, నర్సింహులు, రమేశ్, అసీఫ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు

స్వామివారి ఉత్సవ విగ్రహాలకు చక్రతీర్థం నిర్వహిస్తున్న వేదపండితులు

నిజాంపేట, ఫిబ్రవరి 18: మండలంలోని చల్మెడలో తిరుమలస్వామి బ్రహ్మోత్సవాల ముగింపులో భాగంగా ఆదివారం ఆలయ ఆవరణలో వేదపండితులు నిత్యహోమం, పూర్ణాహుతి, తీర్థప్రసాద గోష్ఠి, పండిత సన్మానం, శతఘటాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నీటిగుండంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు చక్రతీర్థ స్నానం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సజావుగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

నర్సాపూర్, ఫిబ్రవరి 18: నర్సాపూర్ సమీపంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ప్రవేశం కోసం ఆదివారం నిర్వహించిన పరీక్ష సజావుగా ముగిసిందని రీజినల్ కోఆర్డినేటర్ సంపత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా నర్సాపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో 336, నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి గిరిజన గురుకుల పాఠశాలలో 250, కామారెడ్డి జిల్లా సరంపల్లి గిరిజన గురుకుల పాఠశాలలో 316 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. 29 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు.

నర్సాపూర్‌లో పరీక్ష సరళిని పరిశీలిస్తున్న రీజనల్ కో-ఆర్డినేటర్ సంపత్‌కుమార్

రంజన్లు, కుండలకు భలే గిరాకీ

- రూ.100 నుంచి 250 పలుకుతున్న ధర
- ఎండలు దంచి కొట్టడంతో ఆసక్తి చూపుతున్న వినియోగదారులు
- కుండల నీటిని తాగేందుకు ఆసక్తి చూపుతున్న జనం

రామాయంపేట, ఫిబ్రవరి 18: పేద కుటుంబాలకు రంజన్లు, మట్టి కుండలే ఫ్రిజ్‌లుగా మారాయి. ఎండలు కొడుతూండడంతో మట్టికుండలు, రంజన్లకు గిరాకీ పెరిగింది. పొద్దంతా ఎండలు మండడంతో చల్లటి నీటిని తాగేందుకు కుండలు, రంజన్లను ఇప్పటి నుంచే వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు. మెదక్ జిల్లాలోని తూప్రాన్, రామాయంపేట, చేగుంట, నార్సింగి, నిజాంపేట, మనోహరాబాద్ తదితర మండలాల్లో విరివిగా రంజన్లు, మట్టికుండలను విక్రయిస్తున్నారు. ఎక్కువ శాతం మట్టికుండలు, రంజన్లలోని నీళ్లు తాగడానికి ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. మార్చిలో ఎండలు దంచి కొట్టేవి, ప్రస్తుతం ఫిబ్రవరి ప్రారంభం నుంచే ఎండలు మండిపోతున్నాయి. రాత్రంతా చల్లగా ఉన్నా పొద్దంతా వేడితో జనాలు విలవిలలాడుతున్నారు. రామాయంపేట మండ ల కేంద్రంలో కుండల దుకాణాల్లో వారం నుంచి విక్రయాలు జోరందుకున్నాయి. ఒక్కో రంజన్ రూ.100 నుంచి రూ 250 వరకు ధర పలుకుతున్నది. రంజన్లకు నల్లాలు బిగించి విక్రయిస్తున్నారు. రజన్లకు నల్లా బిగిస్తే మరో రూ.50 అదనంగా తీసుకుంటున్నారు.

విక్రయాలు బాగున్నాయి.

ఈసారి ముందే ఎక్కువగా ఎండ లు ఉన్నందున రజన్ల గిరాకీ బాగానే ఉన్నది. రామాయంపేట చుట్టుపక్కల మండలాల వారు కూడా ఇక్కడ నుంచే రంజన్లు కొనుగోలు చేస్తున్నారు. కొంత డబ్బు తీసుకుని రంజన్లకు నల్లా బిగించి ఇస్తున్నా. ఇప్పటివరకైతే ఈ వ్యాపారం మంచిగా నడుస్తున్నది.

- ఎండీ బాబా, దుకాణ యజమాని, రామాయంపేట

రామయంపేటలో అమ్మకాలకు సిద్ధంగా ఉన్న మట్టి కుండలు, రంజన్లు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మనోహరాబాద్, ఫిబ్రవరి 18: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధి లో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు చెందిన భిక్షపతి, అతని భార్య, పాపతో కలిసి తూప్రాన్ లో వైద్యం చే యించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. మనోహరాబాద్ సమీపంలోని జాతీయ రహదారిపై మేడ్చల్ వైపు వేగం గా వెళ్తున్న కారు వీరి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో భిక్షపతికి, ఆయన భార్యకు తీవ్ర గాయాలయ్యా యి. పాప స్వల్పంగా గాయపడింది. ఘట నా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మేడ్చల్ లోని ఓ దవాఖానకు తరలించారు.

జోరుగా పారిశుధ్య పనులు

రామాయంపేట, ఫిబ్రవరి 18: మం డల వ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. ఆదివారం రా మాయంపేటతో పాటు కోనాపూర్, సుతారిపల్లి, ఝాన్సీ లింగాపూర్, శివ్వాయపల్లి, డీ.ధర్మారం, అక్కన్నపేట తదితర గ్రామా ల్లో మురుగు కాల్వలు, వీధులను శుభ్రం చేశారు. గ్రామాలను స్వచ్ఛతగా ఉండాలనే పనులు చేపడుతున్నట్లు కార్యదర్శులు తెలిపారు.

సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న జగన్

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 18: సమయపాలన పాటించని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నాయకులు ఆజయ్, సత్యంలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. మెదక్ జిల్లాలో 625 ప్రాథమిక, 136 ప్రాథమికోన్నత, 146 ఉన్నత పాఠశాలలు ఉన్నాయన్నారు. ఉదయం పాఠశాల సమయానికి విద్యార్థులు వచ్చినా ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పర్యవేక్షించడం లేదని విమర్శించారు. ప్రధానోపాధ్యాయులు కూడా సమయపాలన పాటించకుండా సెలవులు ఎక్కువగా తీసుకుంటున్నారని తెలిపారు.

22 నుంచి సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

చేగుంట, ఫిబ్రవరి 18 : మండలంలోని కర్నాల్‌పల్లి సాయి మందిరంలో అష్ట దశ వార్షికోత్సవానికి ఆలయం ముస్తాబవుతున్నది. చేగుంటకు 3కిలో మీటర్ల సమీపంలో ఉన్న సాయిబాబా మందిరం 2010లో నిర్మించారు. నాటి నుంచి నేటి వరకు రోజూ మూడు సార్లు నిత్యపూజలు, అభిషేకాలు చేస్తున్నారు. ఏటా నిర్వహించే వార్షికోత్సవాల్లో భాగంగా ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు కర్నాల్‌పల్లి షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో గురువారం అన్నదాన పూజ, గణపతి పూజ, శివపార్వతుల కల్యా ణం, 23న సాయాబాబాకు 108 అష్టోత్తర మహాభిషేకం నిర్వహించనున్నారు.

భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి

దైవ సందేశం వినిపిస్తున్న చర్చి ప్రెసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య, ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 18: మెదక్ మహా దేవాలయం (చర్చి) ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. రాష్ట్ర నలుమూలలు, పొరుగు రాష్ట్రాలు ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు, పర్యాటకులు భారీగా తరలివచ్చారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యేసయ్య భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. చర్చి ప్రెసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య భక్తులనుద్దేశించి దైవ సందేశం వినిపించారు. ప్రార్థనల్లో పాస్టర్లు డేవిడ్, శ్రీనివాస్, జైపాల్, సువర్ణ, చర్చి కమిటీ సభ్యులు సంపత్, శాంసన్ సందీప్, ఫ్రాంక్ జాన్సన్, నోబుల్‌సన్, సువన్‌డగ్లస్, శాంతి కుమార్ పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలి

బహుమతులు అందజేస్తున్న ఇంటర్ నోడల్ జిల్లా అధికారి సత్యనారాయణ

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 18: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలువాలని ఇంటర్ నోడల్ జిల్లా అధికారి సత్యనారాయణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవంలో ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కళాశాలలో 70 శాతానికి పైగా ఫలితాలు సాధిస్తామన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీఈసీ సభ్యుడు అశోక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోలీసులకు మహిళ అప్పగింత

నర్సాపూర్, ఫిబ్రవరి18: కిడ్నాపర్ అనే అనుమానంతో ఓ మహిళను పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని పెద్దచింతకుంట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్దచింతకుంట సమీపంలో ఓ మహిళ అనుమానాస్పదంగా తిరుగుతుండడాన్ని గుర్తించిన గ్రామస్తులు ఆమెను కిడ్నాపర్‌గా భావించి పట్టుకుని నిలదీశారు. ఆమె హిందీలో మాట్లాడడంతో వేరే రాష్ట్రానికి చెందిన మహిళగా గుర్తించారు. మాజీ సర్పంచ్ శివకుమార్ పోలీసులకు సమాచారం అందించడంతో ఆమెను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయంలో ఎస్సై పుష్పరాజ్‌ను వివరణ కోరగా.. సదరు మహిళను విచారించగా మతిస్థిమితం సరిగ్గా లేదని గుర్తించినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

పెద్దచింతకుంటలో మహిళ ను పట్టుకున్న గ్రామస్తులు

తాగునీటి సమస్యకు పరిష్కారం

శివ్వంపేట, ఫిబ్రవరి 18: మండలంలోని పాంబండ గ్రామంలో మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద తాగునీటి సమస్య పరిష్కారానికి జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా బోరును తవ్వించారు. సొసైటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శివులు, నాయకులు స్వాతి విష్ణువర్ధన్‌రెడ్డి, తూప్రాన్ వీరేశ్, మహేశ్‌యాదవ్, నర్సింహాగౌడ్, నాగరాజు, భాస్కర్, మల్లేశ్, ఆంజనేయులు, కృష్ణ, మల్లేశ్, యాదవసంఘం సభ్యులు జడ్పీటీసీని సన్మానించారు.

పాంబండలో బోరు వేయిస్తున్న జడ్పీటీసీ మహేశ్‌గుప్తా

నేడు శివాజీ విగ్రహావిష్కరణ

మనోహరాబాద్, ఫిబ్రవరి 18: మనోహరాబాద్ మండలం రామాయిపల్లిలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. ముఖ్య అతిథులుగా మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాగౌడ్, దాతలు ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, ఎంపీటీసీ లతావెంకట్‌గౌడ్, నాగేందర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, పెంటాగౌడ్‌లు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి వార్షికోత్సవాలు

చిలిపిచెడ్, ఫిబ్రవరి 18 : మండలంలోని గౌతాపూర్‌లో దుర్గామాత, పోచ మ్మ దేవి ఆలయాల మూడో వార్షికోత్సవాలను సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ స్వరూపావిఠల్ తెలిపారు. బుధవారం బోనాల ఊరేంగిపు ఉంటుందన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకుడు రాజేందర్‌రెడ్డి

చిలిపిచెడ్, ఫిబ్రవరి 18: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మండలంలోని శీలాంపల్లి గ్రామానికి చెందిన చౌటకూరి పోచయ్యకు రూ.15వేలు, ఎరుకల వెంకటేశంకు రూ.10 వేల చొప్పున వీరికి బీఆర్ఎస్ యూత్ నాయకుడు రాజేందర్‌రెడ్డి ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు.

మెదక్ ఎంవీఐ బదిలీ

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 18: రవాణా శాఖలో పనిచేస్తున్న మెదక్ డీటీవో కార్యాలయంలోని ఎంవీఐ క్రిస్టఫర్ సిద్దిపేట జిల్లాకు బదిలీ అయ్యారు. ఆర్మూర్ ఎం వీఐ యూనిట్ కార్యాలయం నుంచి వెంకటస్వామి మెదక్‌కు బదిలీపై వచ్చారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కర్నాల్‌పల్లిలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న మల్లారెడ్డి దవాఖాన వైద్యులు

చేగుంట, ఫిబ్రవరి 18: మండలంలోని కర్నాల్‌పల్లిలో మెడిసిటీ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. మేడ్చల్ మెడిసిటీ సౌజన్యంతో వైద్యుడు అంబటి కిష్టయ్య జ్ఞాపకార్థం అంబటి సురేశ్ నిర్వహించిన ఈ శిబిరంలో 213 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచిత మందులు అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌వో సంజ య్, కుమారస్వామి తదితరులున్నారు

గ్రామాల్లో సోషల్ ఆడిట్ తనిఖీ

చేగుంటలో సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

చేగుంట, ఫిబ్రవరి18 : ఉపాధి హామీ పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ నిర్వహించే సమయంలో లెక్కలు సరిగా ఉండాలని అడిషనల్ డీఆర్డీవో విరోజా పేర్కొన్నారు. ఆదివారం చేగుం ట మండల పరిషత్ కార్యాలయంలో 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సామాజిక తనిఖీలు నిర్వహించి, పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలో నిర్వహించిన సామాజిక తనిఖీల్లో మొత్తం రూ.4కోట్ల 43లక్షల 28వేల 557 పనులకు సంబంధించి రూ.62 వేలు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. రూ.14వేల 500 పెనాల్టీలు వేశామన్నారు. ఎవరైనా అవతవకలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుని, జరిమానా వేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, రమాకాంత్, హెచ్ఆర్ మేనేజర్ రాజేందర్‌రెడ్డి, ఏపీవో శ్వేత, సంతోష్, ఎస్ఆర్పీ దేవేందర్, వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ అండ



నార్సింగిలో బీమా చెక్కును బాధిత కుటుంబానికి అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

చేగుంట, ఫిబ్రవరి 18: కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నార్సింగి ఎంపీపీ చిందం సబితారవీందర్ అన్నారు. నార్సింగిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తౌర్య మృతి చెందాడు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ తరపున వచ్చిన రూ.2 లక్షల బీమా చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు ముదాం శ్రీనివాస్, బాణాపురం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలరాం బాబు, నాయకులు అంచనూరి రాజేశ్, శ్రీపతిరావ్, శంకర్‌గౌడ్, యోగి, బిక్యానాయక్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.